# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

సం. E1/20(1)/2025-ZSTC-NLR

జోనల్ సిబ్బంది శిక్షణా కళాశాల,
నెల్లూరు, తేది: 16.09.2025

## పత్రికా ప్రకటన

ఏ.పి.యస్.ఆర్.టి.సి. నందు అప్రెంటిస్షిప్ చేయుటకు ఆసక్తి కలిగి, ఈ క్రింద కనపరచిన ట్రేడ్ల నందు I.T.I ఉత్తీర్ణులైన వారు 04.10.2025వ తేది లోగా ఆన్ లైన్ వెబ్ సైట్ అడ్రస్ www.apprenticeshipindia.gov.in నందు దరఖాస్తు చేసుకొన వలసినది గా తెలియజేయడమైనది. 04.10.2025వ తేది తదుపరి తేదిలలో దరఖాస్తు చేసుకొన్న వారి దరఖాస్తులు ఎట్టి పరిస్థితులలో పరిగణనలోకి తీసుకొనబడవు.

**అభ్యర్థులు క్రింద తెలిపిన సూచనలను చదివి వాటిని తప్పక పాటించవలసినదిగా కోరడమైనది.**

1) **ఖాళీల సంఖ్య**–నూతనముగా ఏర్పడినటువంటి చిత్తూరు, తిరుపతి, SPSR నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాల పరిధిలో వున్న I.T.I ల నుండి ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులు.

**ట్రేడ్స్ మరియు జిల్లాల వారి ఖాళీల వివరములు:-**

| ట్రేడ్ / జిల్లా | డీజల్ మెకానిక్ | మోటార్ మెకానిక్ | ఎలక్ట్రీషియన్ | వెల్డర్ | పెయింటర్ | మెషనిస్ట్ | ఫిట్టర్ | డ్రాఫ్ట్స్ మెన్ సివిల్ | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|---|
| చిత్తూరు | 33 | 2 | 8 | 1 | 1 | 0 | 3 | 0 | 48 |
| తిరుపతి | 60 | 4 | 15 | 2 | 1 | 0 | 5 | 1 | 88 |
| నెల్లూరు | 62 | 3 | 14 | 2 | 1 | 1 | 7 | 1 | 91 |
| ప్రకాశం | 37 | 2 | 9 | 1 | 1 | 0 | 3 | 1 | 54 |

2) **నమోదు చేయు విధానము**- I.T.I ఉత్తీర్ణులైన అభ్యర్థులు వారి పూర్తి వివరములను ఆన్ లైన్ వెబ్ సైట్ అడ్రస్ www.apprenticeshipindia.gov.in నందు నమోదు చేసుకొన్న తర్వాత వారు వెబ్ సైట్ నందు "login" అయ్యి వారు అప్రెంటిస్షిప్ చేయదలచుకున్న జిల్లా ను ఎంచుకొని పోర్టల్ ద్వారానే అప్లై చేయవలెను. జిల్లా మరియు ఎస్టాబ్లిష్మెంట్ వివరములు ఈ క్రింద కనపరచబడినది.

| S.No. | District | Name of the Establishment |
|---|---|---|
| 1 | Chittoor | APSRTC CHITTOOR DISTRICT |
| 2 | Tirupathi | APSRTC TIRUPATHI DISTRICT |
| 3 | SPSR Nellore | APSRTC SPSR NELLORE DISTRICT |
| 4 | Prakasam | APSRTC PRAKASAM DISTRICT |

3)**రుసుము** - ఏ.పి.యస్.ఆర్.టి.సి. నందు అప్రెంటిస్ కొరకు ఆన్ లైన్ నందు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్స్మరియు ఒక సెట్ జెరాక్స్ కాపిలతో వెరిఫికేషన్ కొరకు జోనల్ సిబ్బంది శిక్షణా కళాశాల, ఏ.పి.యస్.ఆర్.టి.సి., కాకుటూరు, నెల్లూరు నందు హాజరు కావలసియుండును. వెరిఫికేషన్ కు హాజరు అయ్యే అభ్యర్థులు రూ:100/- రుసుము మరియు GST రూ:18/- చెల్లించవలెను. వెరిఫికేషన్ జరుగు తేది దినపత్రిక ల ద్వారా తెలియజేయబడును.

Contd. 2

నెం. E1/20(1)/2025-ZSTC-NLR, తేది: 16.09.2025

4) <u>సర్టిఫికేట్స్ మరియు నకళ్ళు</u> -ఆన్ లైన్ నందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వెనువెంటనే ఈ క్రింద తెలిపిన certificates యొక్క నకలును మా కార్యాలయమునకు 06.10.2025 తేదీలోగా చేరునట్లు పంపవలసినది గా కోరడమైనది. సర్టిఫికేట్స్ ను పంపునపుడు తగిన విధముగా పూర్తి చేసిన "RESUME" తో పాటుగా పంపవలెను. "RESUME" కాపీ ని ఇందువెంట జతచేయడమైనది.

**A) పంపవలసిన certificates నకళ్ళు:-**

i) ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థి యొక్క ప్రొఫైల్

ii) www.apprenticeshipindia.gov.in పోర్టల్ నందు Apprenticeship Registraton Number(ARN).

iii) అభ్యర్థి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసినట్లు గా రుజువు

iv) S.S.C Marks list.

v) I.T.I. Marks (Consolidated Marks Memo)

vi) NCVT Certificate

vii) కుల ధృవీకరణ పత్రము – SC/ST/BC (పర్మనెంట్ సర్టిఫికేట్ లేనియెడల ఆరు నెలల లోపు జారీ చేయబడిన తాత్కాలికకుల ధృవీకరణ పత్రము)

viii) వికలాంగులైనచో ధృవీకరణ పత్రము

ix) మాజీ సైనికోద్యోగుల పిల్లలైనచో ధృవీకరణ పత్రము

x) NCC మరియు Sports ఉన్నచో సంబంధిత ధృవీకరణ పత్రము లు మరియు

xi) ఆధార్ కార్డు.

**B) Certificates నకళ్ళు పంపవలసిన చిరునామా:-**

**Principal,**
**Zonal Staff Training College,**
**Kakutur, Venkachalam Mandal**
**SPSR Nellore District. PIN: 524320**

**C) ఈ నోటిఫికేషన్ తో పాటు అభ్యర్థి "RESUME" నమూనా జతచేయడమైనది. అభ్యర్థులు Resume నకలును print తీసుకొని. అందులోని అన్ని వివరములు పొందుపరచవలెను. Certificates తో పాటు 'Resume" జత చేసి పైన తెలిపిన చిరునామా కు పోస్ట్ ద్వారా పంపవలెను.**

D)ఇంటర్వ్యూ కు హాజరైనపుడు అభ్యర్థులు పైన తెలిపిన తమ ఒరిజినల్ సర్టిఫికేట్స్ తో పాటు ఒక జత నకలు తీసుకు రావలెను.

Contd. 3

నెం. E1/20(1)/2025-ZSTC-NLR, తేది: 16.09.2025

**ముఖ్య గమనిక** :1) ఆన్ లైన్ నందు 17.09.2025 వ తేది నుండి 04.10.2025 వ తేది లోగా దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు మాత్రమే వెరిఫికేషన్ కొరకు హాజరు కావలెను. ఆన్ లైన్లో సమర్పించిన దరఖాస్తు లు మాత్రమే స్వీకరించబడును. వేరే ఏ మాధ్యముద్వారా సమర్పించినను స్వీకరించబడవు.

2)ఆన్ లైన్ దరఖాస్తు నందు ఆధార్ కార్డు ను తప్పనిసరిగా నమెదు చేయవలెను (E-KYC) మరియు ఆధార్ కార్డు లో వున్న వివరములు సర్టిఫికేట్స్ లో ఉన్నటువంటి వివరములతో సరిపోవలెను.

3) పోర్టల్ నందు అప్రెంటిస్షిప్ కొరకు అప్లై చేయునపుడు ఏమైనా సందేహములు వున్న ఎడల మీరు మీ ITI కాలేజి నందు సంప్రదించవచ్చును.

4)ఏదైనా సందేహము వున్న ఎడల Phone No. 9154291408 కు ఆఫీసు సమయములో మాత్రమే అనగా ఉ: 10.30 గంటల నుండి సా: 05.00 గంటల వరకు సంప్రదించ వలసినదిగా కోరడమైనది.

5) ఈ ప్రకటన మీకు దగ్గరలోని డిపో మేనేజర్ వారి కార్యాలయం నోటిసు బోర్డు నందు కూడా చూడవచ్చు.

6) ఈ ప్రకటన APSRTC website www.apsrtc.ap.gov.in నందుకూడా చూడవచ్చు. RESUME ప్రతిని APSRTC website www.apsrtc.ap.gov.in నుండి డౌన్లోడు చేసుకొనవచ్చును.

( కె. రవి )

**ప్రిన్సిపాల్**

**జోనల్ సిబ్బంది శిక్షణా కళాశాల**

**కాకుటూరు :: నెల్లూరు జిల్లా**

దీని ప్రతి : 1. విలేఖరి –ఈనాడు, ఆంధ్ర జ్యోతీ, సాక్షి: చిత్తూరు, తిరుపతి, SPSR నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాల వారికితమ దిన పత్రిక నందు ప్రకటించ వలసినదిగా కోరడమైనది.

2. చిత్తూరు, తిరుపతి, SPSR నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాల APSRTC డిపో మేనేజర్లు మరియు ఇతర అధికారులు అందరికి- నోటిసు బోర్డు లందు ప్రదర్శించ వలసినదిగా కోరడమైనది